

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , గురువారం 12-03-2026 సంపుటి :02 సంచిక : 153 పేజీలు :04 వెల : 3.00


## బీఆర్ఎస్‌లోనే ఉన్నా.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హైదరాబాద్, మార్చి 11: అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. బుధవారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు.


2లో





ఏడాది తర్వాత నిధులు వెనక్కి..

రైతుల ఆందోళన

జాబితాల తయారీ సమయంలో

పాత ఐఎవీఫఎవీససీ కోడ్

ఆన్‌లైన్‌లో కొత్త కోడ్ నమోదుతో

సాంకేతిక సమస్య

వ్యవసాయశాఖ, టీజీబీ అధికారుల

సమన్వయ లోపం

**నల్లగొండ, మార్చి 10 :**

బ్యాంకర్లు, వ్యవసాయాధికారుల మధ్య సమన్వయ లోపం, సాంకేతికంగా జరిగిన పొరపాటుతో అర్హత కలిగిన రైతులు రుణమాఫీ అందుకోలేకపోయారు. రుణమాఫీ అమలుకు లబ్ధిదారుల జాబితాలు రూ పొందించిన సమయంలోనే పూర్వపు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు అధికారికంగా తెలంగాణ గ్రా మీణ బ్యాంకుగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో రుణమాఫీ లబ్ధిదారుల జాబితాలు తయారుచేసే సందర్భంలో వ్యవసాయశాఖ ఏఈవోలు, ఏవోలు పూర్వపు ఏపీజీవీబీకి చెందిన ఐఎవీఫఎవీససీ కోడ్‌నే రైతుల ఖాతాలకు జత చేస్తే, రాష్ట్ర వ్యవసాయశాఖ అనుమతించిన జాబితాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా రూపాంతరం చెందిన తర్వాత వచ్చిన నూతన ఐఎవీఫఎవీససీ కోడ్‌ను పొందుపరిచారు.


2లో




## ఉపాధి హామీకి 40 శాతం నిధులు

కేంద్రం కోతలను భర్తీ చేసేలా కేటాయింపులుండాలి..

ప్రభుత్వ భవనాల శాశ్వత నిర్మాణాలకు నిధులివ్వండి

ఆర్డీవో, తహసీల్దార్, పంచాయతీ కార్యాలయాలకు కూడా

బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, సీతక్క


2లో


## అవయవ మార్పిడికి రూ.లక్షల్లో బిల్లులేంటి?



హైదరాబాద్, మార్చి 10 : కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి చేయించుకోవాలంటే రూ.లక్షలకొద్దీ భారం పడుతోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదార రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులు ఈ చికిత్సల వ్యయాన్ని భరించగలిగేలా ధరల నియంత్రణ ఉండాల్సిందేనన్నారు.ఈ మేరకు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్య ఆరోగ్యశాఖాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. తోటా చట్టం (ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) విధాన రూపకల్పన, వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు వీలుగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలుపై చర్చించారు.


2లో

తెలంగాణ **జీవగడ్డ**
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
గురువారం
12.03.2026



# అవయవ మార్పిడికి రూ.లక్షల్లో బిల్లులేంటి?



హైదరాబాద్, మార్చి 10 : కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి చేయించుకోవాలంటే రూ.లక్షలకొద్దీ భారం పడుతోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదార రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులు ఈ చికిత్సల వ్యయాన్ని భరించగలిగేలా ధరల నియంత్రణ ఉండాల్సిందేనన్నారు. ఈ మేరకు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్య ఆరోగ్యశాఖాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. తోటా చట్టం (ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్) విధాన రూపకల్పన, వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు వీలుగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలుపై చర్చించారు. అవయవ దానాలను ప్రోత్సహించేందుకు వీలుగా విధానాలను సరళీకృతం చేయాలని అధికారులను ఆదేశించారు. దాతల అవయవాలు వృథా కాకుండా ఆస్పత్రులు ప్రత్యేక చర్యలను చేపట్టాలన్నారు. మంత్రి సూచనలకు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయి. ఇతర దేశాల నుంచి అవయవ మార్పిడికి వచ్చే రోగుల కోసం నూతన విధానాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చెయ్యి మార్పిడి చికిత్స కోసం 4 ఆస్పత్రులకు అనుమతులు ఇచ్చామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అస్పత్రుల్లో చికిత్సలకయ్యే వ్యయంపై నియంత్రణ ఉండేలా కార్యాచరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి 40 శాతం నిధులు

హైదరాబాద్, మార్చి 10 :
పేరు మార్చినా ఉపాధి హామీ పథకం కొనసాగుతోందని, దానికి రాష్ట్ర వాటా కింద బడ్జెట్లో ఈసారి 40 శాతం నిధులను కేటాయించాల్సి ఉంటుందని మంత్రి సీతక్క కోరారు. పూర్తిగా పేదల కోసం ఉద్దేశించిన పథకమని, దీనికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తోందని, ఆ లోటును భర్తీ చేసే విధంగా ఈ పథకానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించాలని వివరించారు. ఉపాధి అవకాశాలు తగ్గకుండా అవసరమైన నిధులు కేటాయించి పథకం కొనసాగేలా చూడాలన్నారు. సచివాలయంలో మంగళవారం వివిధ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశాలు జరిగాయి. ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్ పాల్గొన్నారు. బడ్జెట్‌లో తమ శాఖలకు ప్రతిపాదించిన మేర నిధులివ్వాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, వీటికి నిధుల కేటాయింపు ఉండాలని తెలిపారు. కొత్త బడ్జెట్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, వీటికి నిధులను కేటాయించాలని మంత్రులు పొంగులేటి, సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాబోయే మూడేళ్లలో గ్రామ పంచాయతీలన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు, ప్రణాళికను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.
స్థలాలు అందుబాటులో ఉన్న చోట తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయ భవనాలను కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు. పట్టణాల్లో రహదారులపై కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకుని యాచక వృత్తిని కొనసాగిస్తున్నారని, వారందరినీ శిశు విహార్‌లలో చేర్పించాలని నిర్దేశించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. సర్కారుతో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు అనుగుణంగా వీటిని రూపొందించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక వెలికితీత ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని, వాటికి ఐటీడీఏల నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ఆదేశించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకు రానున్నామని చెప్పారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వేను చేపడతామన్నారు. ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, వీటికి నిధులివ్వాలని కోరారు.

# బీఆర్ఎస్‌లోనే ఉన్నా-కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా


హైదరాబాద్, మార్చి 11: అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. బుధవారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు.మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యా శాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు



త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం.. రుణమాఫీ గాయబ్!

నల్లగొండ, మార్చి 10 : బ్యాంకర్లు, వ్యవసాయాధికారుల మధ్య సమన్వయ లోపం, సాంకేతికంగా జరిగిన పొరపాటుతో అర్హత కలిగిన రైతులు రుణమాఫీ అందుకోలేకపోయారు. రుణమాఫీ అమలుకు లబ్ధిదారుల జాబితాలు రూ పొందించిన సమయంలోనే పూర్వపు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు అధికారికంగా తెలంగాణ గ్రా మీణ బ్యాంకుగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో రుణమాఫీ లబ్ధిదారుల జాబితాలు తయారుచేసే సందర్భంలో వ్యవసాయశాఖ ఏఈవోలు, ఏవోలు పూర్వపు ఏపీజీవీబీకి చెందిన ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌నే రైతుల ఖాతాలకు జత చేస్తే, రాష్ట్ర వ్యవసాయశాఖ అనుమతించిన జాబితాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా రూపాంతరం చెందిన తర్వాత వచ్చిన నూతన ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను పొందుపరిచారు. దీంతో రుణమాఫీ కోసం వ్యవసాయ శాఖ నుంచి వచ్చిన జాబితాల్లో గ్రామీణ వికాస బ్యాంకు ఖాతా ఉన్న రైతులకు సాంకేతిక సమస్యతో నగదు బదిలీ నిలిచింది. ఈ కారణంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 15వేల మంది రైతులు, సుమారు రూ.280 కోట్ల పైచిలుకు రుణమాఫీకి అర్హత పొందినా వారి రుణాలు మాఫీ కాకపోవడంతో ఈ నిధులన్నీ వెనక్కి వెళ్లిపోయా యి. బ్యాంక ర్లు, వ్యవసాయాధికారులు చేసిన తప్పిదానికి తాము బలయ్యామని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి అర్హులైన ఖాతాదారులకు రుణమాఫీ వ ర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.కొత్త కోడ్‌తో సాంకేతిక సమస్యఅయితే అప్పటికే ఈ ఏపీజీవీబీ శాఖలను టీజీబీలుగా గుర్తించి వాటి పరిధిలో కొత్త ఐఎఫ్ఎస్‌సీ కోడ్ నెంబర్లు కేటాయించడంతో పాత నెంబర్‌తో వచ్చిన నగదు బదిలీని (రుణమాఫీ మొత్తం రైతు ఖాతాలో జమ చేయడానికి) ఆన్‌లైన్‌లో తీసుకోలేదు. డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ప్రాబ్లమ్‌గా రిమార్క్ చూపింది. దీంతో పలువురు రైతులు అప్పట్లో ఆందోళనలు చేశారు. నాలుగు విడతలు రుణమాఫీ కోసం వేచి చూసిన రైతులు తమకు ఎందుకు రుణమాఫీ కాలేదనే ఆరా తీసిన క్రమంలో ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మారడం, దాన్ని రుణమాఫీ లబ్ధిదారుల జాబితాల్లో సరిచేయకపోవడం వల్ల తాము మాఫీ పొందలేక పోయామని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా అప్పట్లోనే రైతులు ఆందోళనలు చేసి, ఇదే విషయాన్ని బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, బ్యాంకు అధికారులు, వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వ్యవసాయాధికారులు సమాధానమిచ్చి తప్పించుకున్నారు. జిల్లాల్లో కలెక్టర్లకు సైతం ఈ అంశంపై రైతులు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యేలను సైతం కలిసి విజ్ఞాపన చేసినా వారు బ్యాంకర్లతో మాట్లాడటం, ఆ సమయంలో వారికి సాంకేతిక సమస్య గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పడంతో రైతులు ఎదురుచూసిన పరిస్థితి కొనసాగింది. మరోవైపున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ గ్రామీణ బ్యాంకులో అర్హులైన రైతులకు రుణమాఫీకి కేటాయించిన సుమారు రూ.280కోట్ల పైచిలుకు నిధులు వెనక్కివెళ్లాయి. తాజాగా అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల ద్వారానైనా సమస్యను ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని రైతులు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు విన్నవిస్తున్నారు. రైతు రుణమాఫీపై ఉన్నతాధికారులకు తెలియజేశామని, ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.




ఐఎఫ్ఎస్‌సీ కోడ్ సరిపోలక రైతులకు దక్కని రుణమాఫీ
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత 9 డిసెంబరు 2024 కటాఫ్ తేదీగా రైతు కుటుంబాలు యూనిట్‌గా రూ.2లక్షల పరిమితితో రుణమాఫీ పథకాన్ని అమలు చేశారు. ఈ పథకంలో అర్హులయ్యే లబ్ధిదారుల జాబితాలను అన్ని బ్యాంకుల నుంచి సేకరించిన సంబంధిత వ్యవసాయాధికారులు లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 78మండలాల్లో ఇదే రీతిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకుతో పాటు మరో 21బ్యాంకుల నుంచి రైతుల వివరాలు సేకరించారు. అయితే ఆ సమయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నల్లగొండ రీజియన్ పరిధిలోని (దాదాపు ఉమ్మడి జిల్లా పరిధి) 78 శాఖల నుంచి రుణమాఫీ అర్హుల జాబితాలను రూపొందించారు. అయితే ఈ జాబితాలు తయారుచేసే సమయంలో సంబంధిత బ్యాంకు అధికారులు, ఫీల్డ్ ఆఫీసర్లు అర్హులైన రైతుల ఖాతాల వివరాలతో పాటు, తమ బ్యాంకులను ఏపీజీవీబీ బ్యాంకులుగానే పేర్కొంటూ, ఏపీజీవీబీగా ఉన్న సమయంలో కేటాయించిన ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌నే వ్యవసాయాధికారులకు అందజేయగా, వారు ఈ కోడ్ నెంబర్లతోనే జాబితాలను రూపొందించి ఆన్‌లైన్ చేశారు. ఈ జాబితాల ప్రకారం వ్యవసాయశాఖ ద్వారా నాలుగు విడతలుగా రుణమాఫీ నిధులను సంబంధిత రైతుల ఖాతాల్లోకి జమచేశారు.అప్పులు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారు: మల్లారెడ్డి, రైతు సూరారం, నల్లగొండ మండలం మా గ్రామానికి చెందిన రైతులకు నల్లగొండలోని గ్రామీణ బ్యాంకులో పంట రుణాలు తీసుకున్నాం. మా గ్రామానికి సంబంధించి 165మంది అర్హులైన రైతుల కుటుంబాలకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయాధికారులు జాబితాలు రూపొందించి ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అయితే మా గ్రామానికి సంబంధించి గ్రామీణ బ్యాంకులో ఖాతాలున్న ఎవరి రుణమూ మాఫీ కాలేదు. ఆరాతీస్తే ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మారడంతో సాంకేతిక సమస్యతో నిధులు మా ఖాతాల్లో పడలేదని చెబుతున్నారు. బ్యాంకర్లు, వ్యవసాయాధికారులు సమన్వయం లేకపోవడం వల్ల రైతులకు అన్యాయం జరిగింది. ఈ విషయమై మేం జిల్లాలో అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. మా గ్రామమే కాకుండా ఉమ్మడి జిల్లాలో టీజీ బ్యాంకు పరిధిలో అన్ని చోట్లా ఈ సమస్య ఏర్పడి రైతుల రుణమాఫీ డబ్బు వెనక్కి వెళ్లిపోయింది. అప్పులు చెల్లించాలని బ్యాంకు అధికారులు వేధిస్తున్నారు. ప్రభుత్వం దీన్ని సాంకేతిక సమస్యగా గుర్తించి తొలుత ఎంపిక చేసిన జాబితా ప్రకారం మాకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక





# పాకిస్థాన్‌ను చిత్తుగా ఒడించిన బంగ్లాదేశ్




మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా నేడు తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్-బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి. బంగ్లాదేశ్ చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవి చూసింది. బంగ్లాదేశ్ 8 వికెట్ల తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. పాకిస్థాన్ నిర్దేశించిన 115 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా కేవలం 15.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది.పాకిస్థాన్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తోంది. అక్కడ మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. దాంట్లో భాగంగా నేడు ఢాకా వేదికగా తొలి వన్డే మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడ్డాయి. బంగ్లాదేశ్ చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవి చూసింది. బంగ్లాదేశ్ 8 వికెట్ల తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. పాకిస్థాన్ నిర్దేశించిన 115 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా కేవలం 15.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది.బంగ్లా బ్యాటర్ హసన్ తమీమ్(67లి) హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. లిట్టన్ దాస్(3లి) నాటౌట్‌గా ఉన్నాడు. సైఫ్ హస్సన్(4), నజ్ముల్ హుస్సేన్ శాంటో(27) పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, వాసిమ్ జూనియర్ తలొక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్.. 30.4 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఫహీమ్ అష్రఫ్(37) టాప్ స్కోరర్. టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నీలో రెండు సెంచరీలు సాధించిన ఫర్హాన్(27) ఇక్కడ విఫలమయ్యాడు. రిజ్వాన్(10), సాధాక్(18) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ రెండు అంకెల స్కోర్ చేయలేకపోయారు. బంగ్లా బౌలర్లలో నహీద్ రాణా 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. హసన్ మిరాజ్ 3, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తస్కిన్ అహ్మద్ తలొక వికెట్ పడగొట్టారు.








## అయ్యో హన్సిక-ఫ్రెండ్ భర్తతో పెళ్లి-

# మూడేళ్లకే విడాకులు

ప్రముఖ హీరోయిన్ హన్సిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అయ్యో.. హన్సిక! ఫ్రెండ్ భర్తతో పెళ్లి.. మూడేళ్లకే విడాకులు

ప్రముఖ హీరోయిన్ హన్సిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పూరి జగన్నాథ్, అల్లు అర్జున్ 'దేశ ముదురు' సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చి దక్షిణాదిలో ఆరేడేళ్ళు స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. ఆపై కొత్త నీరు వేగంగా రావడంతో క్రమంగా అవకాశాలు తగ్గాయి. అయితే మొన్నటి వరకూ హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలలోనూ చేసింది. ప్రస్తుతం ఈటీవీ తెలుగులో పలు కార్యక్రమాలకు హోస్ట్‌గా చేస్తోంది.కొత్త సినిమా టిక్కెట్లు

అయితే.. 2022లో సోహెల్ ఖతురియాను పెళ్లి చేసుకుని వివాహ బంధంలోకి అడుగు పెట్టింది హన్సిక. ఆపై అడపా దడపా మాత్రమే సినిమాల్లో కనిపిస్తూ ఎక్కువగా ఇంటికే పరిమితమైంది. కానీ పెళ్లైన మూడేళ్ళ తర్వాత గత సంవత్సరం జూలైలో తన భర్త నుండి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించి ఒక్కసారిగా షాక్ ఇచ్చింది.ఇదిలాఉంటే.. హన్సిక అప్పటికే 2016లోనే పెళ్లి చేసుకుని విడిపోయిన తన స్నేహితురాలు రింకీ  భర్త సోహెల్ ఖతురియానే ఏరి కోరి ప్రేమించి మరి పెళ్లి చేసుకోవడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశమే అయింది. అలాంటిది హన్సిక అతనితో విడాకులు తీసుకుంటున్నట్లు అనౌన్స్ చేయడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.గత ఏడాది జూలైలో డైవర్స్ తీసుకుంటున్నట్లు ప్రకటించిన హన్సిక ఆపై ముంబై బాంద్రా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా, విచారణ జరిపిన కోర్టు తాజాగా ఈ రోజు (మార్చి 11) అధికారికంగా విడాకులు మంజూరు చేసింది.

